# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం | 26 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5




తెలంగాణ రాష్ట్రాన్ని

## ప్రగతి పథంలో నడిపేందుకే

భారత్ సమ్మిట్ ప్రధాన ఉద్దేశ్యం

ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి

2

# భూభారతి చట్టం దార సమస్య పరిష్కారం

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**నార్నూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి)** గాదిగూడ , నార్నూర్ మండలాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి.సారించి మండలాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుంది. జిల్లాలోని మారుమూల ప్రాంతమైన గాదిగూధ లో భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా.. శుక్రవారం భూ భారతి అవగాహన సదస్సు జయింట్ కలెక్టర్ నీలాదేవి, డిసిసిబి చైర్మన్ భోజారెడ్డి , సబ్ కలెక్టర్ యువరాజ్ , తో కలసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి అన్ని రంగాల్లో అభివృద్ధి , మౌళిక వసతుల కల్పనలో ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి దిశగా ముందుకు వెళుతున్నామని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, రైతులు ఈ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమం లో భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం పై తహసిల్దార్ గ్రామస్తులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పలువురు రైతులు భూ భారతి చట్టం పై సందేహాలను కలెక్టర్ కు వివరించిన అనంతరం కలెక్టర్ వారి సందేహాలను నివృత్తి చేశారు.

### భూ భారతి కీలకాంశాలు

ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ తయారీ, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేశన్ చేసే ముందు నిర్ణీత కాలం లో విచారణ, భూమి హక్కులు ఏ విదంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు, పాసు పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, భూ దార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, అబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ్ రెవెన్యు రికార్డుల నిర్వహణ, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ..మిగతా 2లో

గుడుంబా స్థావరాలపై

## పోలీసుల ఉక్కుపాదం



ప్రజాజ్యోతి ఏప్రిల్ 25(చెన్నూర్). చెన్నూరు పరిధిలోని లంబడిపల్లి గ్రామంలో శుక్రవారం రోజున సీఐ దేవేందర్ రావు ఆధ్వర్యంలో పలు గుడుంబా స్థావరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతూ, గుడుంబా స్థావరాలను ధ్వసం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున సిబ్బందితో కలిసి లంబాడిపల్లి గ్రామంలో కార్డన్ సెర్చ్‌లో నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని అనుమానిత ప్రాంతాల్లో ఇంటింటి తనిఖీలు నిర్వహించి, రకరకాల చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసు బృందాలు చర్యలు చేపట్టారు ఈ తనిఖీల్లో భాగంగా గుడుంబా తయారీ, విక్రయ కార్యకలాపాలు ..మిగతా 2లో



ఎన్నో రోజుల కసరత్తు తర్వాత

## భూభారతి చట్టం అమలు

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ డివిజన్ రిపోర్టర్, ఏప్రిల్25 (ప్రజాజ్యోతి)** భూభారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా లోని సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతన భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ చట్టాల నిపుణులు, అనుభవజ్ఞులైన రెవెన్యూ ఉద్యోగులు, న్యాయ నిపుణులు ఎన్నో రాష్ట్రాల భూ చట్టాలను ఆధ్యయనం చేసి, ఎన్నో రోజులు సుదీర్ఘ కసరత్తు చేసిన తర్వాత ఈ పటిష్టమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ నూతన భూభారతి చట్టం ద్వారా గ్రామస్థాయిలోని రెవెన్యూ రికార్డుల నిర్వహణ పటిష్టంగా ..మిగతా 2లో



## గుడుంబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి...

గుర్తించి, భారీ మొత్తంలో బెల్లం, తయారుచేస్తున్న గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిల్వ చేయబడిన బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. వీటితో పాటు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు లేని 50 ద్విచక్రవాహనాలను పోలీసులు గుర్తించి సీజ్ చేసినట్లు సీఐ దేవేందర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేర కార్యకలాపాలపై ముందుకు వెళ్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో గుడుంబా తయారీ, అక్రమ వాహనాలు, ఇతర నిబంధనల ఉల్లంఘనలపై నిరంతర చర్యలు కొనసాగుతాయి, అని చెప్పారు. యువతకు సూచిస్తూ, ఆన్లైన్ మోసాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అనుమానాస్పద లింకులు, లాటరీ ఆఫర్లు వంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజీలకు స్పందించకూడదు, అని హెచ్చరించారు. కార్డన్ సెర్చ్‌లో పోలీస్ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఎన్నో రోజుల కసరత్తు తర్వాత భూభారతి చట్టం అమలు

మొదటి పేజీ తరువాయి...

మారుతుందని అన్నారు. ఈ చట్టాన్ని అనుసరించి గ్రామ స్థాయిలో గ్రామ పాలన అధికారులను నియమించడం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ధరణి చట్టం అమలుకు ముందు భూముల క్రయ, విక్రయాలకు సాదా బైనామా పద్ధతి ఉండేదని, ధరణి అమలులోకి వచ్చిన తర్వాత సాదా బైనామా నిలిచిపోయిందని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా సాదా బైనామా ప్రక్రియ తిరిగి అమలులోకి రానున్నందున ఎంతోమంది రైతుల భూ సమస్యలు తీరనున్నట్లు తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకాలలో రైతుల భూముల హద్దులకు సంబంధించి వివరాలు మ్యాపుల రూపంలో పొందు పరచబడతాయన్నారు. భూకమతాలకు భూదారుకార్డులు రూపొం దించడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వైద్యాధికారి రాజేందర్ తదితరులతో కలిసి గోడ ప్రతులను కరపత్రాలను ఆవిష్కరించారు. వ్యక్తిగత పరిసరాల పరిశు భ్రతను పాటించడం ద్వారా దోమలు వ్యాపించకుండా ఉండి మలేరియా వ్యాధిని నిర్మూలించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ శ్రీదేవి, మండల ప్రత్యేక అధికారి బాలిక్ అహ్మద్, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం దార సమస్య పరిష్కారం

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వ భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారాలు ఉంటాయని అన్నారు. భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూముల పై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూ భారతి చట్టం పై అవగాహనను కల్పించుకొని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.
ఈ సదస్సులో తహసిల్దార్ రాజలింగం ఎంపీడీవో జవహర్లాల్ మండల ప్రత్యేక అధికారి గంగాధర్, ఎంపీ ఓ శివప్రసాద్ రైతులు , తదితరులు పాల్గొన్నారు..



# తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకే

### భారత్ సమ్మిట్ ప్రధాన ఉద్దేశ్యం

### ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి

ఖానాపూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రగతి పథంలో నడిపేందుకే భారత్ సమ్మేట్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు హైదరాబాద్( హెచ్ఐసీసీ ):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ తో శుక్రవారం హైదరాబాదులోని నోవాటెల్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన భారత్ సమ్మిట్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అహింసా, సత్యం,న్యాయం, ప్రజాస్వామ్యం వంటి కాంగ్రెస్ పార్టీ మూల సూత్రాలపై నెహ్రూ ఆలినోద్యమానికి స్పూర్తిగా తీసుకొని ఈ సమ్మిట్ జరుగుతుందని తెలిపారు.దేశాన్ని,రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భరత్ సమ్మిట్ ను నిర్వహిస్తుందని అన్నారు.ఈ సమ్మిట్ లో యువత రాజకీయం,సమాచార వాస్తవాలు అపోహలు,లింగ సమానత్వం, మహిళల హక్కులు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు.




# సరుకు రవాణా వాహనాల్లో ప్రయాణికుల తరలింపు

### ఆరు వాహనాలు సీజ్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** సరుకులు రవాణా చేసే వాహ నాల్లో యజమానులు ప్రయా ణికులను, ప్రజలను తరలిస్తు న్నారు. ఈ నేపథ్యంలో ఆర్టిఏ అధికారులు అటువంటి వాహ నాలపై కొరడా ఝులపిస్తున్నా రు. శుక్రవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వ హించే క్రమంలో సరకు రవాణా వాహనాలలో ప్రజలని పరిమి తికి మించి తీసుకువెళ్తున్న 6 వాహనాలను సీజ్ చేశారు. ఈ క్రమంలో వాహనాలలో ప్రయా ణిస్తున్న ప్రజలకి అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్, ఆర్టీఎ చైర్మన్ కూడా పలు సం దర్భాలలో రోడ్డు భద్రత నియ మాలను పాటించాలని సూ చించారు. ఈ సందర్భంగా ఉప రవాణా కమీషనర్ శివ పల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ వాహ న యజమానులు సరకు రవా ణా వాహనాలలో ప్రజలను త రలించినట్టయితే అట్టి వాహ నాలను చట్ట రీత్యా చర్యలు తీసుకోబడునని అన్నారు. వా హన యజమాను లకు డ్రైవ ర్లు కూడా ప్రజల రవాణా చేయ ము అని చెప్పాలని కోరారు. ప్రజలు కూడా సుర క్షితమైన రవాణాను ఎంచుకో వాలని కోరారు. ప్రజా రవాణా వాహ నాలలో కూడా పరిమితి కి మించి ప్రయాణించరాదని కోరారు. ఒకవేళ తనిఖీ అధికా రులు అలాంటి వాహనాలను ఆపి సీజ్ చేసేటప్పుడు దానిలో ప్రయనిస్తున్న ప్రజలు అధికారు లని అడ్డుకోకుండా, మీ ప్రాణ రక్షణ కొరకే అని అర్థం చేసు కొ ని సహకరించాలని కోరారు.






# నంబర్ ప్లేట్లు మార్చి వాహనాలు నడుపుతున్న ఇద్దరిపై వేరు వేరుగా రెండు కేసులు నమోదు

**ఆదిలాబాద్ వన్ టౌన్, బజార్ హత్నూర్‌లలో కేసుల నమో దు**

**ఆదిలాబాద్ వన్ టౌన్ లో రాథోడ్ సతీష్ అరెస్ట్, బజారత్నూర్ లో సూర్యవంశీ ప్రకాష్ కి నోటీసులు**

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి**





**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ సబ్ డివిజనల్ పరిధిలో వాహనం నంబర్ ప్లే ట్లు మార్చి వేరే నెంబర్లు పెట్ల తో తిరుగుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎస్ జీవ న్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో రాథోడ్ సతీష్ ద్విచక్ర వా హనానికి తన నెంబర్ కాకుం డా బేలాకు సంబంధించిన కా రు నెంబర్ తో తిరుగుతున్న సందర్భంలో, అతనిపై ట్రాఫిక్ చలాన్లు, జరిమానాలు పడాల ని దురుద్దేశంతో నంబర్ ప్లేట్ మార్చడం జరిగిందని తెలిపా రు. అతనిపై %జతీ.అశీ 121/ 20 25 బ/ంవఄ 318(4), 336(3) దీచీూ% తొ కేసు నమోదు చేయ డం జరిగిందని తెలిపారు. అదే విధంగా బజార్ హత్నూర్ పోలీ స్ స్టేషన్ లో సూర్యవంశీ ప్రకా ష్ ముత్యంపేటకు సంబంధిం చిన వ్యక్తి వాహనానికి ఇతర నెంబర్ వేసుకొని నడపడం వ ల్ల ఇతనిపై కూడా%జజతీ.అశీ 61/2025 బ/ంవఄ% 318(2), 281 బిఎన్ ఎస్ తో కేసు న మోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇతని న్యాయస్థా నం వద్ద నుండి అనుమతి తీ సుకున్న తర్వాత అరెస్ట్ చేయ డం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి నేరాలు మరెవరు పా ల్పడకుండా ఉండాలని సూ చించారు. నియమ నిబంధన లు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసు కోబడ తాయని హెచ్చరించారు.



## ప్రజల భూ సమస్యలను సులువుగా తీర్చడమే భూభారతి చట్టం యొక్క ముఖ్య లక్ష్యం

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ డివిజన్ రిపోర్టర్, ఏప్రిల్25 (ప్రజాజ్యోతి).** భూభారతి చట్టం అమలుతో ప్రజల భూసమస్యలు తీరుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం దిలావార్ పూర్ మండలం బన్సపల్లి గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచిన భూభారతి చట్టం ప్రజలకు ఎంతగానో మేలు కలుగుతుందన్నారు. గతంలో రైతులకు ఎన్నో రకాల భూ సమస్యలు ఉండడం వల్ల, వారికి ప్రభుత్వాలు అందించు రుణాలు, సబ్సిడీ పథకాలు అందక ఎంతగానో నష్టపోయారని అన్నారు. భూభారతి చట్టం వల్ల ఈ సమస్యలన్నీ తొలగిపోయి, ప్రజలకు అన్ని రకాల రుణాలు అందుతాయి అని తెలిపారు. గత చట్టంలోని అంశాలను సరళతరం చేయడం వల్ల భూముల రిజిస్ట్రేషన్, వారసత్వ పట్టా మార్పిడి, తదితర అంశాలు సులువుగా పరిష్కారం అవుతాయన్నారు. ఇక నుంచి భూసమస్యల పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరగనవసరం లేదు అని తెలిపారు. అధికారులంతా తమకు వచ్చిన భూసమస్యలను చట్టం ప్రకారం విధించిన నిర్దిష్ట గడువులోపల పరిష్కరించాల్సిందే అని అన్నారు. సాదా బైనమా ప్రక్రియ అమలులోకి వస్తుందని తెలిపారు. భూభారతి చట్టం పూర్తిస్థాయిలో అమలులోకి రాగానే భూ సమస్యలు ఉన్న ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సుకు హాజరైన పలువురు ప్రజలు తమ భూ సమస్యల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకరగా, కలెక్టర్ వారికి సమాధానాలు ఇచ్చారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, తహసిల్దార్ అజీజ్ అహ్మద్, ఎంపీడీవో అరుణ, మండల ప్రత్యేక అధికారి శంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పదిమంది పేకాట రాయుల్ల అరెస్ట్

**సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్**

**పేకాట ముక్కలు, రూ 79,50 0/- నగదు, 10 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూ పుమాపలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, శుక్రవారం సాయంత్రం సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖ ర్ కి వచ్చిన విశ్వసనీయ స మాచార మేరకు ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుపెల్లి ఏరియా నందు పేకాట ఆడుతుండగా సంఘటన స్థలంలో పదిమంది పట్టుబడ్డారని తెలిపారు. వారి వద్ద నుండి పది మొబైల్ ఫో న్లు, పేకాట ముక్కలు, రూ 79,500/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వా రిపై ఆదిలాబాద్ ఒకటవ పట్ట ణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో మహేందర్, రాజేష్, అనిల్, సందీప్, శంకర్,వినోద్ రెడ్డి, రవీందర్, రమేష్,లక్ష్మన్న జితేందర్ లు ఉన్నట్లు పోలీసు లు వివరించారు.

## సామాజిక సంఘాల పేరుతో దోపిడీకి యత్నిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ఇచ్చోడ సీఐ ఈ భీమేష్**

**సామాజిక సంఘాల ఆ సాంఘి క కార్యకలాపాలపై నిఘా**

**రౌడీలు సత్ప్రవర్తనతో మెలగా లని సూచన**

**మితిమీరిన రౌడీయిజం, వసూ లు, బెదిరింపులు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు**

**నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో జాదవ్ గోపాల్ పై కేసు నమో దు, అరెస్టు**




**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** సామాజిక సేవ పేరుతో రౌడీ యిజం, వసూళ్లు, దోపిడి, బెది రింపులకు, తనిఖీలకు పాల్ప డిన వారిపై చట్టప్రకారం కఠిన మైన చర్యలు తీసుకోబడతా యని ఇచ్చోడ సీఐ ఈ భీమేష్ తెలిపారు. ఈ సందర్భంగా గు రువారం నేరడిగొండ పోలీస్ స్టే షన్ లో అరెస్ట్ అయిన జాదవ్ గోపాల్ (టైగర్ గ్రూప్ అధ్యక్షు డు) పై కేసు నమోదు చేసి, రి మాండ్ కుపంపడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో రౌ డీలు, సామాజిక సంఘాల నా యకులు దోపిడీలకు యత్నిం చినా, వసూళ్లకు పాల్పడినా, బెదిరింపులకు పాల్పడిన వారి పై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, మితిమీ రి ప్రవర్తించిన వారిపై కఠిన చ ర్యలు తప్పవని హెచ్చరించా రు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజ లకు ప్రశాంత వాతావరణ క ల్పించడమే లక్ష్యంగా జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీ సులు విధులు నిర్వహిస్తారని తెలిపారు. నేరడిగొండ మండ లం నందు పశువులు తరలిస్తు న్న వాహనం ఆపి బెదిరింపుల కు పాల్పడిన జాదవ్ గోపాల్ పై పశువులు తరలిస్తున్న వా హనం యజమాని ఇచ్చిన ఫి ర్యాదు మేరకు నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో %ఖ/ంవఎ. 309(5), 324(2) తీ/ష 3(5) దీచీూ% తొ కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. సామాజిక సేవ, సంఘాల పేరుతో ఎవరైనా ఎలాంటి అసాంఘిక కార్యక లాపాలకు, వసూళ్లకు పాల్ప డిన చట్ట ప్రకారం చర్యలు తీ సుకోబడతాయని తెలిపారు.



## భూభారతి చట్టం అమలుతో మండల స్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ డివిజన్ రిపోర్టర్, ఏప్రిల్25 (ప్రజాజ్యోతి).** భూభారతి చట్టం అమలు ద్వారా ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నీ మండల స్థాయిలోని పరిష్కారానికి వీలుంటుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జిల్లాలోని లక్ష్మణచందా మండల కేంద్రంలో గల రైతు వేదికలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం అమలు ద్వారా ప్రజల భూ సమస్యలన్నీ సులభంగా వేగంగా పరిష్కరిం చేందుకు వీలు పడుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, తదితర అంశాల పరిష్కారానికి దరఖాస్తులు చేసుకున్న వాటికి నిర్నిత గడువు ఉంటుందని, ఆ గడువు లోపలే అధికారులు వీటన్నింటిని పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. ఎక్కువ శాతం భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సమస్యలు మండలంలోని తహసీల్దార్ స్థాయిలోనే పరిష్కరించబడతాయన్నారు. క్రయవిక్రయాల ద్వారా పట్టా మార్పిడి, వారసత్వ పట్టా మార్పిడి వంటి అనేక పనులు సులభతరంగా చేసుకోవచ్చన్నారు. ఈ నూతన భూభారతి చట్టాన్ని అనుసరించి ప్రజలకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందన్నారు. సాదాబైనామా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి తీసుకురావడం వల్ల ఎంతో మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ చట్టం ద్వారా భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సరళతరం చేయడం వల్ల అధికారుల చుట్టూ మాటిమాటికి తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల భూ సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ భూభారతి అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ జానకి, ఎంపీడీవో రాధా రాథోడ్, మండల ప్రత్యేక అధికారి మోహన్ సింగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, డిసిసిబి వైస్ చైర్మన్ రఘునందన్, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఇతర అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ నూతన అధ్యక్షుడి ఎన్నిక

**బోథ్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** సోనాల మండలంలోని రాజా రాజేశ్వర ఆలయ నూతన అధ్యక్షుడిగా బిజ్జూరి గంగారెడ్డి శుక్రవారం ఎన్నికైనట్టు ఆలయ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిని సోనాల గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం బిజ్జూరి గంగారెడ్డి మాట్లాడుతూ ఎల్లవేళలా ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా ఆధ్యాత్మికతనే అన్ని సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దామెర్ల రామ్ రెడ్డి, ఇర్ల గంగాధర్, గాజుల భూమారెడ్డి, తుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ జెడ్పిటిసి సభ్యుడు రాజేశ్వర్ మరణం పార్టీకి తీరని లోటు

### మాజీ మంత్రి జోగు రామన్న

**మావల ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** మావల మండల బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీ టిసి సబ్యుడు నల్ల రాజేశ్వర్ తీవ్ర అనారోగ్యంతో తనువు చాలించారు. గత కొన్ని రోజు లుగా అనారోగ్యంతో బాధప డుతున్న ఆయన తుది




శ్వాస విడవడం పార్టీ శ్రేణులను, రా జకీయ నేతలను తీవ్ర దిగ్భ్రాం తికి గురి చేసింది. మాజీమంత్రి జోగు రామన్న, మాజీ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, ఆయ న మృతదేహం వద్ద నివాళి అ ర్పించారు. పార్టీకి రాజేశ్వర్ చే సిన సేవలను గుర్తు చేసుకుం టూ భావోద్వేగానికి గురయ్యా రు. అంతిమయాత్రలో బి ఆర్ ఎస్ పార్టీ లాంఛనలతో కండు వా కప్పి అంత్రిమ యాత్రను కొ నసాగించారు. ఈ సందర్భం గా జోగు రామన్న మాట్లాడు తూ మావాలా మాజీ జెడ్పిటిసి సభ్యుడు రాజేశ్వర్ మరణం బి ఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని ఆయన మరణం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబం స భ్యులను తీవ్ర దిబ్రాంతుకి గురి చేసిందని అన్నారు. అహర్నిశ లు పార్టీ శ్రేయస్సు కై శ్రమించి ప్రజాదారణ పొంది వివిధ రం గాలలో సేవలందించి జెడ్పిటి సిగా తన గౌరవాన్ని నిలుపు కుంటూ అందరి అభిమానాన్ని గెలుచుకున్నారన్నారు. రాజే శ్వర్ అంతిమ యాత్ర ఓ మర పురాని ఘట్టంగా మదిలో నిలి చిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆయన అంత్యక్రియ ల్లో మాజీ మంత్రి జోగు రామ న్న పాడెను మోస్తూ శోభయా త్రను ముందుకు సాగించారు. అలాగే వారి కుటుంబ సభ్యుల కు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చే స్తూ ప్రగాఢ సానుభూతిని తెలి యజేశారు. రాజేశ్వర్ కుటుం బానికి బీఆర్ఎస్ కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుం దని పేర్కొన్నారు..ఇజ్జగిరి నా రాయణ,పట్టణ అధ్యక్షులు అజయ్, మెట్టు ప్రహ్లాద్, పండ్ల శీను,దమ్మ పాల్, కొండ గణేష్, స్వరూప రాణి, సతీష్ పవర్, అన్నెలా వసంత్ కరుణ, తది తరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి





### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ డివిజన్ రిపోర్టర్, ఏప్రిల్25,( ప్రజాజ్యోతి).** జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తిచేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు వివరాలను మండలాల వారిగా ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో లబ్ధిదారుల జాబితాలో అర్హులను గుర్తించాలన్నారు. నియోజక వర్గాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, ఎంపీడీవోలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మా భూమి రథయాత్రను విజయవంతం చేయాలి

### బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు అన్నేల లక్ష్మణ్

**బోథ్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కారం , బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాధికార చైతన్యం కోసం సాగుతున్నటువంటి లక్ష కిలోమీటర్ల మా భూమి



రథయాత్ర ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగుతుందని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు డీఎస్పీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి అన్నేల లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం బోథ్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ లో రాజ్యం భూమి సంపద కేవలం కొన్ని కులాల చేతిలోనే ఉందని ఆరోపించారు. తెలంగాణ లో రాజకీయ చైతన్యం ఉన్నదన్న విషయం శుద్ధ అబద్ధం అని బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల రాజకీయ చైతన్యం కోసమే విశారదన్ మహరాజ్ లక్ష కిలోమీటర్ల రథయాత్ర చేస్తున్నారని బిసి ఎస్సీ ఎస్టీలు అగ్రకులాల ప్రజాస్వామ్య వాదులు రథయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లాలో నెలరోజులపాటుగా మా భూమి రథయాత్ర కొనసాగుతుందన్నారు.మే మొదటి వారంలో బోథ్ మండలంలో యాత్ర ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి నాయకులు పాల్గొన్నారు.



## ఇచ్చోడలో పాకిస్థాన్ ముర్దాబాద్ అని ప్లే కార్డులు క్యాండిల్‌లతో మైనారిటీల నిరసన ర్యాలీ

**ఇచ్చోడ రూరల్ ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదులను కఠి నంగా శిక్షించాలని ముస్లిం యువత కోరారు. శుక్రవారం ఇచ్చోడ మండల కేంద్రంలో స్థానిక రంజాన్ పుర చౌరస్తా నుండి ప్రధాన మార్కెట్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు పాకిస్థా న్ డౌన్ డౌన్, హిందుస్థాన్ జిం దాబాద్, అని చేతిలో ప్లే కార్డు లు ధరించి నినాదాలు చేస్తూ శాంతియుత క్యాండిల్ లతో నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా ముస్లిం మత పెద్ద ము జాబుర్ రహ్మాన్ మాట్లాడుతూ అమాయక ప్రజలపై ఉగ్రవాదు లు విచక్షణారహితంగా కాల్పు లు జరిపి చంపడం మానవ త్వానికి మాయని మచ్చని, ఇది ఇస్లాం ధర్మం లో ఎక్కడ చెప్పబడ లేదని, ఇలాంటి ఉన్మాద చర్యలు మానవాళికి పెను ప్రమాదం అని అన్నారు. ఇలాంటి ఘటనలకు కారకులు వారిని పోషించుతున్న పాకిస్థా న్ కు కేంద్ర ప్రభుత్వం ఉగ్రవా దాన్ని సమూలంగా నిర్మూలిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మృ తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు సాజిద్, నౌషాద్, సాబీర్ , మాజీ ఎంపీ టీసీ జాహేద్, నాయకులు ఎ క్బాల్,సామాజిక కార్యకర్తలు రాథోడ్ అనిల్ కుమార్,నిమ్మల సంతోష్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోథ్ బార్ అసోసియేషన్ నిరసన

ఉగ్రవాదుల అంతమే భారత్ పంతం
ప్రపంచానికి పెనుముప్పు పాకిస్తాన్
ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతున్నది
పాక్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు
పిరికి పందుల చర్య
మీ దుశ్చర్యలకు అంతం పలికేది భారతదేశమే
బోథ్, బార్ అసోసియేషన్

**బోథ్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాశ్మీర్లోని పహల్గాం ఘటనకు వ్యతిరేకంగా నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఉగ్రవాదుల అంతమే భారత్ పంతం అని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి పాకిస్తాన్ దుస్సహాస దుశ్చర్యలని అమాయకులను కాల్చి చంపడం సిగ్గుచేటని విమర్శించారు. ముఖ్యంగా



ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ ప్రపంచానికి పెను సవాలుగా మారిందని తెలిపారు. అలాగే భవిష్యత్తులో దుశ్చర్యలకు పాక్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఏదేమైనా ఇది పిరికి పందుల చర్య అని భారతదేశమే అతి త్వరలో బుద్ధి చెబుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి కార్యకర్తలు

**అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్**

ఖానాపూర్ ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) ఖానాపూర్ నియోజకవర్గం లోని కడెం మండలం ఉడుంపూర్ నర్సాపూర్ గ్రామాలకు చెందిన బిజెపి కార్యకర్తలు యువకులు టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ తెలిపారు వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు గత 10 ఏళ్లలో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి ప్రజలు మరువలేనని ఈనెల 27న వరంగల్ జరగనున్న రజితోత్సవ సభకు కార్యకర్తలు పాల్గొనాలని తిరిగి రానున్న రోజుల్లో టిఆర్ఎస్సే అధికారం అని కెసిఆర్ పాలన భేష్ అని ఇప్పటికే ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారని జాన్సన్ నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గిరిజన ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులు





**ఐటీ డీఏ ప్రాజెక్ట్ అధికారి కుష్బూ గుప్త**

**ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు తొలి ప్రా ధాన్యం ఇస్తున్నామని ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా పేర్కొ న్నారు. ఈ సందర్భంగా వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని ప్రా థమిక పాఠశాలలో శిశు చెంచె స్ బెంగళూరు కేంద్రంగా పనిచే స్తున్న రాకెట్ సాఫ్ట్వేర్ సంస్థ ద్వారా 6000 మంది విద్యార్థు లకు సరిపోయే 30 వేల శిశు చెంచెస్ లను అందజేశారు. ఈ సందర్భంగా టి డబ్ల్యూ పిఎస్ దేవిగూడ ప్రధానోపాధ్యాయు లు మంగలాలికి సమస్త డైరెక్టర్ శ్రీమతి శాంతి అందజేశారు. గిరిజన విద్యాభివృద్ధిలో సహ కారం అందిస్తున్నటువంటి రాకె ట్ సాఫ్ట్వేర్ డైరెక్టర్ కి అభినం దనలు తెలియజేశారు. దీనితో అదిలాబాదులో ఐదు ఆసిఫా జిల్లాలోని నాలుగు మొత్తం తొమ్మిది పాఠశాలలకు సైన్స్ ల్యాబ్ పరికరాలు అందజే శా రు. ఈ సందర్భంగా ఆశ్రమ ఉ న్నత పాఠశాల బాలికలు ఇంద్ర వెల్లిలో స్టీమ్ సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ కార్య క్ర మంలో ఏసీ ఎం ఓ జగన్, సంస్థ మేనేజర్ దీపక్, ఐటి ఇన్చార్జ్ రామారావు ప్రధానో పాధ్యాయులు ప్రకాష్, ఉపా ధ్యాయులు విద్యార్థులు పాల్గొ న్నారు.

## కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి





**పోలీస్ స్టేషన్ల నందు రిసెప్షన్ పాత్ర కీలకం**
**వర్టికల్స్, డయల్ 100, బ్లూ కోర్ట్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, బీ ట్ సిస్టం వాటిపై ప్రత్యేక సమీక్ష**
**విలేజ్ పోలీస్ ఆఫీసర్ గ్రామా లను సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి**
**నెలలో నమోదైన కేసుల న మోదు, దర్యాప్తు తదితర అం శాలపై నెలవారి నేర సమీక్ష సమావేశం**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులు దర్యాప్తును వేగవంతం చేసి ప్రజలకు సత్వర న్యాయం చేకూర్చేలా చూడాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎ స్ ఆదేశించారు. శుక్రవారం స్థా నిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ స మావేశ మందిరం లో ఏర్పాటు చేసిన నెల వారి నేర సమీక్ష స మావేశంలో జిల్లా ఎస్పీ పాల్గొ ని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టే షన్లలో ఉన్న 16 వర్టికల్స్ పని తీరు సక్రమంగా ఉండాలని,వా టిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. అదే విధంగా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవం గా వ్యవహరిస్తూ ప్రతి ఒక్క ఫి ర్యాదును స్వీకరించిన వెంటనే సమస్య పరిష్కరించే దిశగా కృ షి చేయాలని తెలిపారు. పోలీ సు మీకోసం కార్యక్రమాన్ని గ్రా మ గ్రామాన నిర్వహిస్తూ ప్రజల తో మంచి సత్సంబంధాలను ఏర్పరుచుకోవాలని, సమాచా ర వ్యవస్థను మరింత పటిష్టం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పనిచేసే ప్రతి ఒక్క ఆ ఫీసర్ నీతి నిజాయితీతో విధు లను నిర్వర్తించాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా విధినిర్వహణ లో తనదైన పనితనాన్ని చూ పించాలన్నారు. కేసుల నమో దులో నేరస్తులను వీలైనంత త్వరగా అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని సూచించారు. సామాజిక సేవ పేరుతో ఎవ రై నా దోపిడీలకు దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసు కోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ప్రతిరోజు సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన ను కలిగి ఉండేలా, ప్రతిరోజు రోల్ కాల్ ను నిర్వహించి పర్యవేక్షిం చాలన్నారు. పట్టణాల లో బీట్ సిస్టం మరింత పట్టిష్టంగా నిర్వహిస్తూ ఎలాంటి దొంగత నాలు జరగకుండా గస్తీ నిర్వ హించాలని సూచించారు. పో లీస్ స్టేషన్ లో గ్రామాలకు కే టాయించిన విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పర్యవేక్షి స్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కా ర్యకలాపాలు జరగకుండా చూ డాలన్నారు. బ్లూ కోర్ట్, డైల్ 100, కోర్టు డ్యూటీ ఆఫీసర్ విధులను ప్రతిరోజు ప్రతివారం పర్యవేక్షిస్తూ క్రమబద్ధీకరించా లని సూచించారు. హైవేల నందు భారీ వాహనాలు పా ర్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేశారా పర్యవేక్షించా లన్నారు. డాబాలలో ఎలాంటి మద్యం సేవించడం మద్యం అ మ్మకాలు జరగకుండా ప్రతిరో జు ఆకస్మిక తనిఖీలు నిర్వహి స్తూ, కఠినంగా వ్యవహరించా లని సూచించారు. రానున్న రో జుల్లో మైనర్లు వాహనాలు నడ పకుండా ప్రత్యేక డ్రైవ్ చేపట్టా లని, ఒకవేళ నడిపిన ఎడల వారి తల్లిదండ్రులతో కౌన్సిలిం గ్ నిర్వహించడం జరుగుతుం దని సూచించారు.పట్టణాలలో గ్రామాలలో ఓపెన్ డ్రింకింగ్ ని ర్వహించకుండా సాయంత్రం నుండి రాత్రి సమయాలలో తనిఖీలు నిర్వహిస్తూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడా లన్నారు. వాహన తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై శ్రద్ధ వహించాలని సూచించారు. జి ల్లావ్యాప్తంగా ఈ నెలలో నమో దైన కేసుల వివరాలు పెండింగ్ లో ఉన్న కేసుల పురోగతిని తె లుసుకొని సిబ్బందికి సూచన లు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్రా వు, డీఎస్పీలు పోతారం శ్రీని వాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిహెచ్ నాగేందర్, హసీబుల్లా, పోలీసు ముఖ్య కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపర్డెంట్లు సంజీవ్, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, డీసీఆర్ బి, ఐ టి కోర్, ఫింగర్ ప్రింట్, కమ్యూని కేషన్, రిజర్వేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పన్నుల వసూలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్25 (ప్రజాజ్యోతి)** జిల్లాలోని మున్సిపల్ అధికారులతో పన్నుల వసూలు, ఎల్ఆర్ఎస్, వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ, వేసవి క్యాంపుల నిర్వహణ, తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల పన్నుల వసూలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పన్నుల వసూలు, రావాల్సిన బకాయిల వివరాలను మునిసిపాలిటీల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమయానికి పన్నులు చెల్లించని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేయనున్న వేసవి శిబిరాన్ని పకడ్బందీగా నిర్వహించేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ఈ నెలాఖరుతో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఫీజులో 25 శాతం రాయితీ ముగుస్తుందని, ఆమోదం పొందిన దరఖాస్తుదారులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

